విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి కూకట్‌పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఒత్తిడి లేని విద్యను ఉపాధ్యాయులు అందిస్తారన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని.. చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కిషన్, ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

విద్యార్థులు గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు వచ్చేలా తమ వంతు కృషిచేయాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ మారుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అనేక పోటీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులై ఇక్కడకు వచ్చారని నాణ్యమైన విద్య, ఉత్తమ బోధన ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. విద్యార్థులు తమకంటూ లక్ష్యం పెట్టుకుని అది సాధించే వరకు విశ్రమించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆరీఫ్‌ఖాన్, ఉపాధ్యాయులు రాములు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

కేపీహెచ్‌బీ కాలనీలో..

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో తొలిరోజు హాజరు అంతంత మాత్రంగానే ఉంది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. మూడోఫేజ్ భువన విజయం ప్రభుత్వ పాఠశాలలో సగంమంది విద్యార్థులు యూనిఫాం ధరించి వచ్చారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరవుతారని ఉపాధ్యాయులు తెలిపారు.



కేపీహెచ్‌బీ మూడోఫేజ్ స్కూల్‌కు హాజరైన విద్యార్థులు

నిధులు మంజూరైనా పనులు జరగట్లే

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఫతేనగర్ బ్రిడ్జి విస్తరణ పనులు నిలిచిపోవడంపై ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేదంటూ విమర్శలు

కూకట్‌పల్లి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): నిధులు మంజూరైనా ఫతేనగర్ బ్రిడ్జి విస్తరణ పనులు ఎందుకు ముందుకుసాగడం లేదని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వమే కారణమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. గురువారం ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ఫతేనగర్, భరత్‌నగర్‌లలో పర్యటించారు. భరత్‌నగర్ నాలా విస్తరణలో కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, అవసరమైతే కుడివైపు కూడా స్థల సేకరణ చేసి విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ కాకుండా మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం వచ్చేలా చూడాలని, గతంలో బాలానగర్ బ్రిడ్జి పనులలో ఇలానే చేసినట్లు గుర్తుచేశారు. అనంతరం ఫతేనగర్ వార్డు కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలానగర్ బ్రిడ్జిపనులు బీఆర్ఎస్ హయంలో కేటీఆర్ సహకారంతో పూర్తిచేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శించారు.



ఫతేనగర్‌లో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

స్థలాలు అమ్మడం కాంగ్రెస్ పాలకులకు అలవాటే

ప్రభుత్వ స్థలాలు అమ్మడం, సొమ్ము చేసుకోవడం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ పాలకులకు అలవాటుగా మారిందని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. కేపీహెచ్‌పీ హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో రూ.147 కోట్లు వచ్చాయని, వాటిని కూకట్‌పల్లి అభివృవద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. బడి, గుడి, పార్కులు, ఆటస్థలాలు,. మసీదులు, చర్చ్, స్మశానవాటికల నిర్మాణం చేపట్టాలన్నారు.

స్వచ్ఛ అభియాన్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ప్రపంచ యోగా డే వేడుకలు నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు గురువారం ఆయన తెలిపారు. రెండు వేల మందితో భారీగా నిర్వహిస్తున్నామని, యోగా ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎంపీ చెప్పినట్లు పేర్కొన్నారు. యోగా గురువులు, ప్రజలు స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆహ్వానిస్తున్న మాధవరం కాంతారావు

భావితరాల భవిష్యత్ కోసం చంద్రబాబు కృషి



కేక్ కట్ చేస్తున్న అమర్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తికావడంతో గురువారం వసంతనగర్‌లోని జెనెక్స్ షోరూంలో సీబీఎన్ ఫోరం వ్యవస్థాపకుడు అమర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భావితరాల భవిష్యత్తు కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌కు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా సీబీఎన్ ఫోరం సేవలను విస్తరిస్తామన్నారు. సీబీఎన్ ముందు చూపు, ఆయన ఆశయాల గురించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వారంతా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు ప్రజల కోసం చంద్రబాబు నాయుడు పడుతున్న తపన, ఆర్థికంగా అందరూ ఎదగాలన్న ఆకాంక్షతో ముందుకు సాగుతున్న ఏపీ సీఎంకు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం, శారద, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



వివేక్‌నగర్ శ్మశానవాటికలో పనులను పరిశీలిస్తున్న బాబూరావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్‌నగర్ హిందూ శ్మశానవాటికలో భూగర్భ డ్రైనేజీ, అభివృద్ధి పనులను గురువారం కాలనీ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్‌ను కోరారు. అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలికల ఆచూకీ లభ్యం

గాజులరామారం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సూరారం రాజీవ్ గాంధీనగర్‌లో ఉన్న మేడ్చల్ జిల్లా సఖి సెంటర్ నుంచి ఇటీవల అదృశ్యమైన ఇద్దరు బాలికల ఆచూకీ లభ్యమైంది. ఈనెల 9న ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమైనట్లు నిర్వాహకులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ కిషన్ స్పెషల్ టీం ఏర్పాటు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇద్దరు బాలికలు చింతల్‌లో ఉన్నట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. కాగా వారు తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లమని చెప్పడంతో పోలీసులు సఖి సెంటర్ నిర్వాహకులకు అప్పగించారు. సెంటర్ యాజమాన్యం వారిద్దరిని నింబోలి అడ్డా హోమ్‌కు తరలించారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సదుపాయాలను సద్వినియోగం చేసుకోని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్యయాదవ్, గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మీ-సేవా నిర్వాహకులకు ఈ -కామర్స్‌పై శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవలు నిర్వహించడం వల్ల ఈ-కామర్స్ రంగంలో పెను మార్పులు వస్తాయని మీ-సేవా కమిషనర్ రవికిరణ్ తిరుమల అన్నారు. ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ఐటీశాఖ సంయుక్తాధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గురువారం మీ-సేవా నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవల వల్ల స్థానిక ఎంఎస్ఎంఈ వ్యాపారులకు లాభం చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ఫ్లిప్‌కార్ట్ సీనియర్ మేనేజర్ దీపు థామస్ జాయ్ పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,

చార్మినార్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతదయాకర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ మెంబర్లు కంచెర్ల వందన, మర్రిపల్లి చందన, బి. అపర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఉమెన్ సేఫ్టీ వింగ్ కమిషనర్ లావణ్య నాయక్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో బ్లడ్ డెలివరీ సేవలు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బ్లడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ సేవలను లైటస్ పేరుతో నగరంలో గురువారం ప్రారంభించారు. ఏఐ ఆధారిత బ్లడ్ లాజిస్టిక్ ప్లాట్‌ఫామ్‌గా దేశవ్యాప్తంగా విస్తరించే క్రమంలోనే దీన్ని ప్రారంభించామని లైటస్ హెల్త్‌టెక్ సీఈఓ సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు. ఇప్పటి వరకు చెన్నైలో 5 వేల మందికి రక్తం సరఫరా చేశామని, దీనికి రెడ్ క్రాస్ సొసైటీ నుంచి అవార్డు వచ్చిందన్నారు. నగరంలో సుమారు 100కు పైగా బ్లడ్ బ్యాంకులు ఉండగా, ఏడాదికి 2,75,000 యూనిట్ల రక్తం అవసరం ఉంది. డిమాండ్‌కు అనుగుణంగా సరైన సమయంలో రక్తం అందించలేకపోతున్నారు. దీన్ని గుర్తించి హైదరాబాద్‌లో బ్లడ్ బ్యాంకులు, ఆస్పత్రులతో కలిసి సేవలను అందించనున్నామని సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు.

కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ఎయిర్ చీఫ్ మార్షల్

అల్వాల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ)లో ఈనెల 14న నిర్వహిస్తున్న 215 కోర్స్ కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్యఅతిథిగా భారత వాయుసేనాధిపతి(ఎయిర్ చీఫ్ మార్షల్) అమర్ ప్రీత్‌పాల్‌సింగ్ పాల్గొంటున్నారని రక్షణ శాఖ పౌర సంబంధాల అధికారి శివహరినాయక్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఆయన కీలకపాత్ర పోషించారు.

రౌడీషీటర్ హత్యకు పథకం

- మరో ముఠా సభ్యుల అరెస్ట్.. 12 కత్తులు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో హత్యకు పథకం వేసిన రౌడీషీటర్‌తోపాటు గ్యాంగ్ సభ్యులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, బండ్లగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 12 కొబ్బరి బొండాం కొట్టే కత్తులను స్వాధీనం చేసుకున్నారు. పహాడిషరీఫ్‌కు చెందిన మహ్మద్ జబ్బార్(43) పాత నేరస్థుడు. గతంలో రౌడీషీటర్ ముర్తుజా అలీ వద్ద పనిచేసేవాడు. జబ్బార్‌పై ట్రై కమిషనరేట్ల పరిధిలో హత్య, హత్యాయత్నం, బెదిరింపులు, స్నాచింగ్ వంటి 12 కేసులు నమోదయ్యాయి. ఇతడిపై పోలీసులు రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదు చేయగా జైలుకెళ్లొచ్చాడు. ముర్తుజా వద్ద పనిచేయడం మానేసిన తర్వాత సొంత గ్యాంగ్‌ను తయారు చేసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ముర్తుజాను చంపేందుకు జబ్బార్ పలు ప్రయత్నాలు చేశాడు. అలీని చంపేందుకు జమీర్ ఖాన్(30), రౌడీషీటర్ సయ్యద్ షాఅబ్దుల్ జబ్బార్ అలియాస్ సులేమాన్(22), మహ్మద్ రహమత్ అలియాస్ సోను(28), సయ్యద్ షా అబ్దుల్ మన్నాన్ అలియాస్ సల్మాన్(31), మహ్మద్ నాసిర్(38)తో గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. హత్య కోసం 12 కొబ్బరి బొండాలు కొట్టే కత్తులు కొనుగోలు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. 12 కత్తులు, ఐదుసెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలోని మరో ఇద్దరు మొహసిన్, అజహర్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

మహిళకు అరుదైన శస్త్రచికిత్స

- వెన్నెముకలో క్యాన్సర్ కణితి తొలగింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నడవలేని స్థితిలో ఉన్న మహిళకు కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన మహిళ (55) నడవలేని పరిస్థితిలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు వెన్నెముక భాగంలో క్యాన్సర్ కణితి పెరిగి పక్షవాతం స్టేజ్‌లోకి వెళ్లినట్లు గుర్తించారు. క్యాన్సర్ కణితి తొలగించేందుకు 'ఎన్ బ్లాక్ రీసెక్షన్' శస్త్రచికిత్స చేశారు. మొదటి దశలో ఇంటర్‌వెన్షన్ 'ఎంబోలైజేషన్' పద్ధతిలో రోగికి ఇంజెక్షన్ ఇచ్చి, క్యాన్సర్ కణజాలానికి రక్తప్రవాహాన్ని నిలిపివేశారు. ఈ ప్రక్రియ పూర్తయిన 24 గంటల తర్వాత వెన్నెముకలో ఉన్న క్యాన్సర్ కణితిని తొలగించారు. కణితి తొలగించిన ప్రాంతంలో ఇంప్లాంట్ అమర్చి నరాలపై ఒత్తిడి లేకుండా శస్త్ర చికిత్సను ఆరు గంటల్లో పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె నడవగలిగే స్థితికి చేరుకున్నారని డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపారు.

రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్‌కు చెందిన ఆలియా భర్తతో గొడవపడి బేగంపేట ప్రకాష్‌నగర్‌లో ఉంటున్న పుట్టింటికి వచ్చింది. భర్త వేధింపులు భరించలేకపోతున్నానని తల్లిదండ్రులకు చెప్పగా సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న ఆమె ఈనెల 7వ తేదీన సంజీవయ్య పార్కు సమీపంలో రైల్వే పట్టాల వద్దకు వెళ్లింది. విషయం తెలుసుకున్న తండ్రి మహ్మద్ అక్కడకు వెళ్లి కుమార్తెకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ సమయంలో సికింద్రాబాద్ నుంచి వేగంగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో ఆలియా అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన మహ్మద్‌ను స్థానికులు అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



● సంక్షేమ భవన్ ముట్టడి

గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏ.ఈ.రాకేష్ గౌడ్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా స్తంభాల షిఫ్టింగ్ జరుగుతున్న దృష్ట్యా, 11 కేవీ షైహోం ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం అయ్యప్ప సబ్‌స్టేషన్ పరిధిలోని సీజీఆర్ స్కూల్ పరిసరాల నుంచి బిర్యానీ టైమ్స్ హోటల్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని రాకేష్ తెలిపారు. అదే విధంగా 11 కేవీ సాయినగర్ ఫీడర్ పరిధిలోని రవీంద్ర సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ రోడ్ నెం.52 నుంచి రోడ్ నెం.60, అయ్యప్ప సొసైటీ కార్యాలయం దాకా, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

నేటి నుంచి లులు మాల్‌లో బాక్సింగ్ పోటీలు

- 36 మంది బాక్సర్లు.. వీక్షించేందుకు ఉచిత ప్రవేశం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో ఈనెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు లైవ్ బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ షేక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాల, ఎమ్మెల్సీ కవిత, సినీ హీరోలు సుమన్, నితిన్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 9.30 గంటల వరకు జరిగే పోటీలను వీక్షించేందుకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన



రాజీవ్ గాంధీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం జలమండలి అధికారులు జాకీ, విలియం ప్రకాష్‌లతో కలిసి రాజీవ్ గాంధీ నగర్‌లో గురువారం పర్యటించారు. రూ. 9 లక్షలతో అక్కడ నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైను పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె స్టార్మ్ డ్రైన్ 1400 ఎంఎం డయా ట్రంక్ మెయిన్ డ్రైన్‌లో కలపడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సయద్ రియాజ్, రమేశ్, అస్లం, సలాఉద్దీన్, రాంబాబు, మల్లేష్, కృష్ణ, తాతారావు, షైక్ రఫీ, ముత్యాల దుర్గ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులు సూచనలు, సలహాల కోసం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 9959226151లో సంప్రదించాలని డీఎం హరి ఓ ప్రకటనలో తెలిపారు. సమయ వేళలు, పరిశుభ్రత, బస్టాపుల్లో సమస్యలు ఇలా ఏవైనా సరే ఫిర్యాదు చేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బండి రమేశ్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు



బండి రమేష్‌ను సన్మానిస్తున్న తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు

అల్లాపూర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో ఇటీవల జరిగిన తులసి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన అంకిత్ సింగ్ పీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కొత్తగా ఎన్నికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దేవరింటి మస్తాన్ రెడ్డి, పాండు యాదవ్, నర్సింహ యాదవ్, వెంకటరమణాచారి, శ్రీకాంత్, ఎల్లయ్య, రామారావు, ఓంకార్, మోహిత్ సింగ్, శివ, సంజయ్, సురేష్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 25, కాకరకాయ 42, బీరకాయ 35, క్యాబేజీ 16, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 50, గోరు చిక్కుడు 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 60, ఆలుగడ్డ 25, కీర 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 28, కంద 45, ఉల్లిపొరక 95, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 33, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 30-40, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 70, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మార్కెట్‌లో నిత్యం ట్రాఫిక్ జాం

- అటు వినియోగదారులకు, ఇటు వ్యాపారులకు తిప్పలు
- ఈ కూరగాయల మార్కెట్‌కు వేరే స్థలాన్ని కేటాయించాలి
- అధికారులకు వ్యాపారులు, స్థానికుల విజ్ఞప్తి



జనంతో రద్దీగా ఉన్న కూరగాయల మార్కెట్



రోడ్డుపైనే తోపుడు బండ్లు

షాపూర్‌నగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధిని వెతుక్కుంటూ నగరానికి వచ్చే వలస దారులు ఏదో ఒక పనిచేసుకుంటూ ఇక్కడ బతుకీడుస్తున్నారు. కొందరు తోపుడు బండ్లపై ఆకుకూరలు, కూరగాయలు అమ్ముకొంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ కోవలోనే కొందరు షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. నిత్యం ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే షాపూర్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో రోడ్డుపైనే తోపుడుబండ్లు, వాహనాల పార్కింగ్‌తో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం మార్కెట్‌కు వచ్చే కొనుగోలుదారులు ప్రశాంతంగా కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మహిళలు, వృద్ధులు ఇక్కడకు వస్తే తిరిగి వెళ్లేందుకు గంటల సమయం పడుతోంది. సాయంత్రం వేళ ట్రాఫిక్ జామ్‌లతో వాహనాలతో రోడంతా జనసంద్రంలా మారుతుంది. అమ్మకపుదారులు, చిరువ్యాపారులు ఎక్కువ కావడంతో కొనుగోలుదారులతో కిక్కిరిసి పోతుంది. ఈ ట్రాఫిక్‌కు ప్రత్యామ్నాయం చూపాలని వ్యాపారులు కోరుతున్నారు.

చిరువ్యాపారులను దోచుకొంటున్న షాపుల యజమానులు

మార్కెట్‌రోడ్డులో ఉండే ఇళ్ల యజమానులు తమ షాపుల ముందు కూరగాయలను విక్రయించే చిరువ్యాపారుల నుంచి నెల, వారం, రోజువారీ కిరాయిలు తీసుకొంటూ శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఎవరు ఎక్కువ ఇస్తారో వారికి షాపుముందు స్థలాన్ని ఇవ్వడం, వారినుంచి అధికమొత్తంలో వసూలు చేస్తున్నారని కొందరు విక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూరగాయలు విక్రయించేవారు ఎక్కువగా శ్రీకాకుళం, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలకు చెందిన వారే ఉంటారు. ఏళ్ల తరబడి ఇదే వృత్తిపై వారు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

20 ఏళ్లుగా కూరగాయల వ్యాపారమే



ఎన్నో ఏళ్ల కిందట శ్రీకాకుళం నుంచి నగరానికి వలస వచ్చి చదివిన చదువుకు సరైన గుర్తింపు లేక చివరకు కూరగాయల వ్యాపారం ప్రారంభించా. ప్రారంభంలో ఫైనాన్సర్ వద్ద పదివేలు అప్పుతీసుకొని వ్యాపారం ప్రారంభించాను. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు సరిపోగా కొన్ని డబ్బులు మిగులుతాయి.

- రాములు, కూరగాయల వ్యాపారి

మార్కెట్‌లో వసతులు కల్పించాలి



నిత్యం రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ జనంతో కిక్కిరిసి పోతుంది. జనం రద్దీని తగ్గించేందుకు ఈమార్కెట్‌కు అనుబంధంగా వేరే స్థలాన్ని కేటాయించాలి. నిత్యం ట్రాఫిక్‌తో జాం అయ్యే ఈరోడ్డులో వాహనాలకు ప్రవేశం లేకుండా చూడాలి. రోడ్డుపైనే తోపుడు బండ్లపై అమ్మకాలు జరపకుండా చర్యలు తీసుకోవాలి. మార్కెట్ రోడ్డులో ఉండే వర్తక వ్యాపారాలకు ఆటంకం లేకుండా చూడాలి. ట్రాఫిక్‌ను అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

- ఆదాం, షాపూర్‌నగర్

మీ-సేవా నిర్వాహకులకు ఈ -కామర్స్‌పై శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవలు నిర్వహించడం వల్ల ఈ-కామర్స్ రంగంలో పెను మార్పులు వస్తాయని మీ-సేవా కమిషనర్ రవికిరణ్ తిరుమల అన్నారు. ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ఐటీశాఖ సంయుక్తాధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గురువారం మీ-సేవా నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవల వల్ల స్థానిక ఎంఎస్‌ఎంఈ వ్యాపారులకు లాభం చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ఫ్లిప్‌కార్ట్ సీనియర్ మేనేజర్ దీపు థామస్ జాయ్ పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,

చార్మినార్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతదయాకర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ మెంబర్లు కంచెర్ల వందన, మర్రిపల్లి చందన, బి. అపర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఉమెన్ సేఫ్టీ వింగ్ కమిషనర్ లావణ్య నాయక్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో బ్లడ్ డెలివరీ సేవలు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బ్లడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ సేవలను లైటస్ పేరుతో నగరంలో గురువారం ప్రారంభించారు. ఏఐ ఆధారిత బ్లడ్ లాజిస్టిక్ ప్లాట్‌ఫామ్‌గా దేశవ్యాప్తంగా విస్తరించే క్రమంలోనే దీన్ని ప్రారంభించామని లైటస్ హెల్త్‌టెక్ సీఓఓ సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు. ఇప్పటి వరకు చెన్నైలో 5 వేల మందికి రక్తం సరఫరా చేశామని, దీనికి రెడ్ క్రాస్ సొసైటీ నుంచి అవార్డు వచ్చిందన్నారు. నగరంలో సుమారు 100కు పైగా బ్లడ్ బ్యాంకులు ఉండగా, ఏడాదికి 2,75,000 యూనిట్ల రక్తం అవసరం ఉంది. డిమాండ్‌కు అనుగుణంగా సరైన సమయంలో రక్తం అందించలేకపోతున్నారు. దీన్ని గుర్తించి హైదరాబాద్‌లో బ్లడ్ బ్యాంకులు, ఆస్పత్రులతో కలిసి సేవలను అందించనున్నామని సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు.

కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ఎయిర్ చీఫ్ మార్షల్

అల్వాల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ)లో ఈనెల 14న నిర్వహిస్తున్న 215 కోర్స్ కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్యఅతిథిగా భారత వాయుసేనాధిపతి(ఎయిర్ చీఫ్ మార్షల్) అమర్ ప్రీత్‌పాల్‌సింగ్ పాల్గొంటున్నారని రక్షణ శాఖ పౌర సంబంధాల అధికారి శివహరినాయక్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఆయన కీలకపాత్ర పోషించారు.

రౌడీషీటర్ హత్యకు పథకం

- మరో ముఠా సభ్యుల అరెస్ట్.. 12 కత్తులు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో హత్యకు పథకం వేసిన రౌడీషీటర్‌తోపాటు గ్యాంగ్ సభ్యులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, బండ్లగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 12 కొబ్బరి బొండాం కొట్టే కత్తులను స్వాధీనం చేసుకున్నారు. పహాడిషరీఫ్‌కు చెందిన మహ్మద్ జబ్బార్(43) పాత నేరస్థుడు. గతంలో రౌడీషీటర్ ముర్తుజా అలీ వద్ద పనిచేసేవాడు. జబ్బార్‌పై ట్రై కమిషనరేట్ల పరిధిలో హత్య, హత్యాయత్నం, బెదిరింపులు, స్నాచింగ్ వంటి 12 కేసులు నమోదయ్యాయి. ఇతడిపై పోలీసులు రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదు చేయగా జైలుకెళ్లొచ్చాడు. ముర్తుజా వద్ద పనిచేయడం మానేసిన తర్వాత సొంత గ్యాంగ్‌ను తయారు చేసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ముర్తుజాను చంపేందుకు జబ్బార్ పలు ప్రయత్నాలు చేశాడు. అలీని చంపేందుకు జమీర్ ఖాన్(30), రౌడీషీటర్ సయ్యద్ షొఅబ్దుల్ జబ్బార్ అలియాస్ సులేమాన్(22), మహ్మద్ రహమత్ అలియాస్ సోను(28), సయ్యద్ షా అబ్దుల్ మన్నాన్ అలియాస్ సల్మాన్(31), మహ్మద్ నాసిర్(38)తో గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. హత్య కోసం 12 కొబ్బరి బొండాలు కొట్టే కత్తులు కొనుగోలు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. 12 కత్తులు, ఐదుసెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలోని మరో ఇద్దరు మొహసిన్, అజహర్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

మహిళకు అరుదైన శస్త్రచికిత్స

- వెన్నెముకలో క్యాన్సర్ కణితి తొలగింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నడవలేని స్థితిలో ఉన్న మహిళకు కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన మహిళ (55) నడవలేని పరిస్థితిలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు వెన్నెముక భాగంలో క్యాన్సర్ కణితి పెరిగి పక్షవాతం స్టేజ్‌లోకి వెళ్లినట్లు గుర్తించారు. క్యాన్సర్ కణితి తొలగించేందుకు 'ఎన్ బ్లాక్ రీసెక్షన్' శస్త్రచికిత్స చేశారు. మొదటి దశలో ఇంటర్‌వెన్షన్ 'ఎంబోలైజేషన్' పద్ధతిలో రోగికి ఇంజెక్షన్ ఇచ్చి, క్యాన్సర్ కణజాలానికి రక్తప్రవాహాన్ని నిలిపివేశారు. ఈ ప్రక్రియ పూర్తయిన 24 గంటల తర్వాత వెన్నెముకలో ఉన్న క్యాన్సర్ కణితిని తొలగించారు. కణితి తొలగించిన ప్రాంతంలో ఇంప్లాంట్ అమర్చి నరాలపై ఒత్తిడి లేకుండా శస్త్ర చికిత్సను ఆరు గంటల్లో పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె నడవగలిగే స్థితికి చేరుకున్నారని డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపారు.

రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్‌కు చెందిన ఆలియా భర్తతో గొడవపడి బేగంపేట ప్రకాష్‌నగర్‌లో ఉంటున్న పుట్టింటికి వచ్చింది. భర్త వేధింపులు భరించలేకపోతున్నానని తల్లిదండ్రులకు చెప్పగా సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న ఆమె ఈనెల 7వ తేదీన సంజీవయ్య పార్కు సమీపంలో రైల్వే పట్టాల వద్దకు వెళ్లింది. విషయం తెలుసుకున్న తండ్రి మహ్మద్ అక్కడకు వెళ్లి కుమార్తెకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ సమయంలో సికింద్రాబాద్ నుంచి వేగంగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో ఆలియా అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన మహ్మద్‌ను స్థానికులు అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



- సంక్షేమ భవన్ ముట్టడి

గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు.



నూతన కమిటీ సభ్యులతో జిల్లా నాయకులు

బీజేపీ కొంపల్లి మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఎంపిక

పేట్‌బషీరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ పూర్తిస్థాయి కమిటీని 35 మందితో గురువారం ఎంపిక చేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు టి.సతీష్ సాగర్ అధ్యక్షతన నూతన ఉపాధ్యక్షులు బి.దుర్గ, సూర్యప్రకాశరావు, మహేశ్వ రెడ్డి, ఎ.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శులుగా పి.మధు, బి.నర్సింగరావు, కార్యదర్శులుగా మురళీ కృష్ణ, భారతి, లలితా మహేశ్వరి, ఎం. శ్రీకాంత్, దుర్గం కుమార్‌గౌడ్, కోశాధికారిగా ఉప్పరి మహేందర్, కార్యవర్గ సభ్యులుగా మహేష్, మహిపాల్‌రెడ్డి, కె.భాస్కర్ రాజు, సిహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.మధుసూదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జి భాస్కర్, జి శ్రీశైలం, చంద్రశేఖర్, సందీప్ కుమార్, శివాజీ, ప్రకాష్, సంజీవరెడ్డి, శైలజ, గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, జగదీష్, రాఘవేందర్, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి, గంగయోళ్ల శివుడు, హరివర్ధన్ వర్మలను జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, రాష్ట్ర మహిళామోర్చ నాయకురాళ్లు సరితారావు, ఎన్నికల ప్రభారి, ప్రీతమ్‌రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజు, కౌన్సిల్ సభ్యులు జనార్దన్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం అందరం కలిసి కట్టుగా పని చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పలువురు మాట్లాడారు.

వ్యాపారస్తుడిని బెదిరించి నగదు, సెల్‌ఫోన్ చోరీ

యజమాని ప్రతిఘటించడంతో తుపాకీతో బెదిరించిన వైనం

పేట్ బషీరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వ్యాపారవేత్త చేతిలో ఉన్న నగదును దోచుకెళ్లిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేటుచేసుకుంది. పోలీసులు, బాధితుడి వివరాల ప్రకారం.. కొంపల్లి ఏఆర్ఆర్ అపార్ట్‌మెంట్ 201లో నివసించే సాయిబాబా 20 ఏళ్ల నుంచి కిరాణ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈనెల 11న రాత్రి 11.30 సమయంలో నగదుతో బయటకు వస్తున్న సమయంలో 20 నుంచి 30 ఏళ్ల వయస్సు గల ఇద్దరు దుండగులు హెల్మెట్, మాస్కులు ధరించి స్కూటీపై వచ్చారు. ఒకరు స్కూటీపై ఉండగా మరొకరు దుకాణంలోకి చొరబడి సాయిబాబా చేతిలో ఉన్న రూ.5 లక్షల నగదు బ్యాగును దొంగిలించేందుకు యత్నించారు. దీంతో సాయిబాబా ప్రతిఘటించడంతో తనవద్దనున్న తుపాకీని దుండగుడు చూపించడంతో ఆయన భయపడి కింద పడిపోయాడు. అందులో పనిచేసే ఒకరు అడ్డుకుంటుండగా అతనిపై కూడా తుపాకీ ఎక్కుపెట్టడంతో అక్కడి నుంచి పక్కకు వెళ్లిపోయాడు. దీంతో రూ.5 లక్షల నగదు బ్యాగుతోపాటు యజమాని సెల్‌ఫోన్ తీసుకుని స్కూటీపై ఇద్దరు పరారయ్యారు. ఇదే దుకాణంలో 2020లో, 2024లో కూడా సిగరెట్ కాటన్ల దొంగతనం జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు చోరీ కేసును సవాలుగా తీసుకున్నారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్నారు.

ప్రాధాన్యతా క్రమంలో పనులను పూర్తిచేస్తా : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న మల్లంపేట 22వ వార్డు కాలనీ వాసులు

దుండిగల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ దానిని ప్రాధాన్యత క్రమంలో మౌలిక సదుపాయాలను చేపట్టి పూర్తిచేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1, గ్రీన్ పార్కు కాలనీ వాసులు, మాజీ వార్డు సభ్యులు సంధ్య, హన్మంత రావు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిశారు. 22వ వార్డులో పలు కాలనీలో అక్కడక్కడ మిగిలిపోయిన సీసీ రోడ్డుల నిర్మాణం, అవుటర్ రింగ్ ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1 మంచి నీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే, నగర శివారు మున్సిపాలిటీలైన దుండిగల్, కొంపల్లి మున్సిపాల్టీల్లో ప్రాధాన్యతా క్రమంలో మౌలిక సదుపాయాల క్రమంలో చేపట్టడం జరిగిందన్నారు. ఇంకేమైనా పనులు మిగిలి ఉంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే సీసీ రోడ్డులు, వాటర్ ట్యాంక్ నిర్మాణం, లింక్ రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే

గాజులరామారం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.4 లక్షల 30 వేలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారులకు అందజేశారు. గాజులరామారం ఇందిరా నగర్‌కు చెందిన విజయ్ కుమార్, జీడిమెట్లకు చెందిన ఇస్మాయల్, అశోక్, దుండిగల్‌కు చెందిన అశోక్‌లకు గురువారం వారికి ఎల్‌ఓసీ పత్రాలను పంపిణీ చేశారు.



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి, టీచర్లు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

దుండిగల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పుస్తకాలు, యూనిఫామ్స్‌ను దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి గురువారం పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ బాలలతో కలిసి అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఉన్నత స్థాయి ఉపాధ్యాయులు, పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అన్ని సమకూర్చినా ఏమైనా లోటు పాట్లు ఉంటే చూసుకోవాలని, ఈ పాఠశాల విద్యార్థులను ఉన్నతస్థాయికి తీర్చిదిద్ది, గొప్ప పేరు తీసుకు రావాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు.

బస్తీ ప్రజలకు మేలు చేస్తా : హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్‌లోని పలు బస్తీల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులతో మాట్లాడి వారికి మేలు జరిగేలా చూడాలని పలు డివిజన్‌లకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మీ సమస్యలపై మున్సిపాలిటీలోని అన్ని శాఖల అధికారులతో మాట్లాడి సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.



కొలన్ హన్మంత్‌రెడ్డికి సమస్యలను విన్నవించుకుంటున్న పలు డివిజన్ల ప్రజలు ప్రజలు

అదృశ్యమైన బాలికల ఆచూకీ లభ్యం

గాజులరామారం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సూరారం రాజీవ్ గాంధీనగర్‌లో ఉన్న మేడ్చల్ జిల్లా సఖి సెంటర్ నుంచి ఇటీవల అదృశ్యమైన ఇద్దరు బాలికల ఆచూకీ లభ్యమైంది. ఈనెల 9న ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమైనట్లు నిర్వాహకులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ కిషన్ స్పెషల్ టీం ఏర్పాటు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇద్దరు బాలికలు చింతల్‌లో ఉన్నట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. కాగా వారు తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లమని చెప్పడంతో పోలీసులు సఖి సెంటర్ నిర్వాహకులకు అప్పగించారు. సెంటర్ యాజమాన్యం వారిద్దరిని నింబోలి అడ్డా హోమ్‌కు తరలించారు.



బస్సు పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నిబంధనలు పాటించని ఐదు బస్సులు సీజ్

పేట్ బషీరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయం పరిధిలోని ప్రైవేట్ స్కూల్ బస్సులపై అధికారులు కొరడా ఝుళిపించారు. కార్యాలయం పరిధిలోని మేడ్చల్, ఉప్పల్, ఆర్టీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో మోటారు వెహికిల్ ఇనిస్పెక్టర్లు తనిఖీలు చేసి 16 బస్సులను సీజ్ చేశారు. జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డు, కొంపల్లి రహదారుల్లో గురువారం ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేశారు. ఫిట్‌నెస్ లేని, పర్మిట్ లేని బస్సులను సీజ్ చేసినట్లు ఎంవీఐ శిల్ప తెలిపారు. విద్యాసంస్థలకు చెందిన బస్సులు సరైన పత్రాలను చేయించుకోవాలని, నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులు అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందని వెల్లడించారు.



మల్లారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న భారతి జైన్

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం : మల్లారెడ్డి

పేట్ బషీరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని మేడ్చల్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని ఆయన నివాసం వద్ద విద్యావంతురాలైన భారతిజైన్ మల్లారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా భారతిజైన్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. ప్రధాని మోదీ పాలనకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలు, విలువలను కాపాడుతూ పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, అసెంబ్లీ ఐటీసెల్ కన్వీనర్ సాయి జైవంత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐ మల్లేష్

పేద విద్యార్థులకు తోడ్పడుతా: సీఐ

జీడిమెట్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థులను ఆదుకునేందుకు తమ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పెన్‌లు, పెన్సిల్స్ సీఐ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే జీవితాలు మార్చే శక్తి ఉందని, దాని ద్వారా ఏదైన సాధించవచ్చు అన్నారు. చిన్నప్పటి నుంచే కష్టపడి చదువుకొని పైకి రావాలని విద్యార్థులకు సూచించారు. అంతకు ముందు గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులకు పెన్‌లు, పెన్సిల్స్ ఇస్తూ సీఐ స్వాగతం పలికారు.



కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణ పూర్తి చేసుకొని బంజారాహిల్స్‌లోని నందినగర్‌కు చేరుకున్న మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ

- దుండిగల్, (ఆంధ్రజ్యోతి)

మీ-సేవా నిర్వాహకులకు ఈ -కామర్స్‌పై శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవలు నిర్వహించడం వల్ల ఈ-కామర్స్ రంగంలో పెను మార్పులు వస్తాయని మీ-సేవా కమిషనర్ రవికిరణ్ తిరుమల అన్నారు. ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ఐటీశాఖ సంయుక్తాధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గురువారం మీ-సేవా నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాల ద్వారా ఈ-కామర్స్ సేవల వల్ల స్థానిక ఎంఎస్‌ఎంఈ వ్యాపారులకు లాభం చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ఫ్లిప్‌కార్ట్ సీనియర్ మేనేజర్ దీపు థామస్ జాయ్ పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,

చార్మినార్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతదయాకర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ మెంబర్లు కంచెర్ల వందన, మర్రిపల్లి చందన, బి. అపర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఉమెన్ సేఫ్టీ వింగ్ కమిషనర్ లావణ్య నాయక్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో బ్లడ్ డెలివరీ సేవలు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బ్లడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ సేవలను లైటస్ పేరుతో నగరంలో గురువారం ప్రారంభించారు. ఏఐ ఆధారిత బ్లడ్ లాజిస్టిక్ ప్లాట్‌ఫామ్‌గా దేశవ్యాప్తంగా విస్తరించే క్రమంలోనే దీన్ని ప్రారంభించామని లైటస్ హెల్త్‌టెక్ సీఓఓ సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు. ఇప్పటి వరకు చెన్నైలో 5 వేల మందికి రక్తం సరఫరా చేశామని, దీనికి రెడ్ క్రాస్ సొసైటీ నుంచి అవార్డు వచ్చిందన్నారు. నగరంలో సుమారు 100కు పైగా బ్లడ్ బ్యాంకులు ఉండగా, ఏడాదికి 2,75,000 యూనిట్ల రక్తం అవసరం ఉంది. డిమాండ్‌కు అనుగుణంగా సరైన సమయంలో రక్తం అందించలేకపోతున్నారు. దీన్ని గుర్తించి హైదరాబాద్‌లో బ్లడ్ బ్యాంకులు, ఆస్పత్రులతో కలిసి సేవలను అందించనున్నామని సాయి గుణ రంజన్ పురాణం తెలిపారు.

కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ఎయిర్ చీఫ్ మార్షల్

అల్వాల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ)లో ఈనెల 14న నిర్వహిస్తున్న 215 కోర్స్ కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్యఅతిథిగా భారత వాయుసేనాధిపతి(ఎయిర్ చీఫ్ మార్షల్) అమర్ ప్రీత్‌పాల్‌సింగ్ పాల్గొంటున్నారని రక్షణ శాఖ పౌర సంబంధాల అధికారి శివహరినాయక్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఆయన కీలకపాత్ర పోషించారు.

రౌడీషీటర్ హత్యకు పథకం

- మరో ముఠా సభ్యుల అరెస్ట్.. 12 కత్తులు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో హత్యకు పథకం వేసిన రౌడీషీటర్‌తోపాటు గ్యాంగ్ సభ్యులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, బండ్లగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 12 కొబ్బరి బొండాం కొట్టే కత్తులను స్వాధీనం చేసుకున్నారు. పహాడిషరీఫ్‌కు చెందిన మహ్మద్ జబ్బార్(43) పాత నేరస్థుడు. గతంలో రౌడీషీటర్ ముర్తుజా అలీ వద్ద పనిచేసేవాడు. జబ్బార్‌పై ట్రై కమిషనరేట్ల పరిధిలో హత్య, హత్యాయత్నం, బెదిరింపులు, స్నాచింగ్ వంటి 12 కేసులు నమోదయ్యాయి. ఇతడిపై పోలీసులు రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదు చేయగా జైలుకెళ్లొచ్చాడు. ముర్తుజా వద్ద పనిచేయడం మానేసిన తర్వాత సొంత గ్యాంగ్‌ను తయారు చేసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ముర్తుజాను చంపేందుకు జబ్బార్ పలు ప్రయత్నాలు చేశాడు. అలీని చంపేందుకు జమీర్ ఖాన్(30), రౌడీషీటర్ సయ్యద్ షాఅబ్దుల్ జబ్బార్ అలియాస్ సులేమాన్(22), మహ్మద్ రహమత్ అలియాస్ సోను(28), సయ్యద్ షా అబ్దుల్ మన్నాన్ అలియాస్ సల్మాన్(31), మహ్మద్ నాసిర్(38)తో గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. హత్య కోసం 12 కొబ్బరి బొండాలు కొట్టే కత్తులు కొనుగోలు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. 12 కత్తులు, ఐదుసెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలోని మరో ఇద్దరు మొహిసిన్, అజహర్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

మహిళకు అరుదైన శస్త్రచికిత్స

- వెన్నెముకలో క్యాన్సర్ కణితి తొలగింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నడవలేని స్థితిలో ఉన్న మహిళకు కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన మహిళ (55) నడవలేని పరిస్థితిలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు వెన్నెముక భాగంలో క్యాన్సర్ కణితి పెరిగి పక్షవాతం స్టేజ్‌లోకి వెళ్లినట్లు గుర్తించారు. క్యాన్సర్ కణితి తొలగించేందుకు 'ఎన్ బ్లాక్ రీసెక్షన్' శస్త్రచికిత్స చేశారు. మొదటి దశలో ఇంటర్‌వెన్షన్ 'ఎంబోలైజేషన్' పద్ధతిలో రోగికి ఇంజెక్షన్ ఇచ్చి, క్యాన్సర్ కణజాలానికి రక్తప్రవాహాన్ని నిలిపివేశారు. ఈ ప్రక్రియ పూర్తయిన 24 గంటల తర్వాత వెన్నెముకలో ఉన్న క్యాన్సర్ కణితిని తొలగించారు. కణితి తొలగించిన ప్రాంతంలో ఇంప్లాంట్ అమర్చి నరాలపై ఒత్తిడి లేకుండా శస్త్ర చికిత్సను ఆరు గంటల్లో పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె నడవగలిగే స్థితికి చేరుకున్నారని డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపారు.

రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్‌కు చెందిన ఆలియా భర్తతో గొడవపడి బేగంపేట ప్రకాష్‌నగర్‌లో ఉంటున్న పుట్టింటికి వచ్చింది. భర్త వేధింపులు భరించలేకపోతున్నానని తల్లిదండ్రులకు చెప్పగా సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న ఆమె ఈనెల 7వ తేదీన సంజీవయ్య పార్కు సమీపంలో రైల్వే పట్టాల వద్దకు వెళ్లింది. విషయం తెలుసుకున్న తండ్రి మహ్మద్ అక్కడకు వెళ్లి కుమార్తెకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ సమయంలో సికింద్రాబాద్ నుంచి వేగంగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో ఆలియా అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన మహ్మద్‌ను స్థానికులు అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



• సంక్షేమ భవన్ ముట్టడి

గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు.



ఓల్డ్ ముంబై రహదారి డోయన్స్ కాలనీ ఎదురుగా నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి, ఇంజనీర్లు



లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద నిలిచిపోయిన వర్షం నీటిని తొలగించిన అనంతరం బురదను శుభ్రం చేస్తున్న దృశ్యం

శేరిలింగంపల్లిలో భారీ వర్షం

జలమయమైన లోతట్టు ప్రాంతాలు

- రహదారులపై భారీగా నిలిచిన వరద నీరు
- తెల్లవారుజామునే కాలనీల్లో పర్యటించిన అధికారులు
- రోడ్లపై నిలిచిన నీటి తొలగింపునకు చర్యలు

గచ్చిబౌలి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో గురువారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గం అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నలిచిపోవడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 4.30 గంటలకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, డీఆర్ఎస్, ట్రాఫిక్ పోలీసులు కాలనీల్లో పర్యటించి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఆలిండ్ పరిశ్రమ నుంచి వరద పోటెత్తడంతో రోడ్డు మధ్యలో ఉన్న పైపు ద్వారా వెళ్లే నీరులో రోడ్డుపైకి వచ్చింది. పైపులో చెత్తాచెదారం ఉండడం వల్ల వరద రోడ్డుపైకి వచ్చినట్లు తెలుసుకున్న అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను తొలగించి నీటిని మళ్లించినట్లు ఉపకమిషనర్ ప్రశాంతి తెలిపారు. లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద గల మ్యాన్ హోళ్లలో చెత్త, కవర్లుతో నిండిపోవడంతో వరద నీరు భారీగా నిలిచిపోయింది. హెచ్‌సీయూ, గచ్చిబౌలి, ర్యాడిసన్, కొండాపూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద, బొటానికల్ గార్డెన్ వద్ద రోడ్లపై నిలిచిన నీటిని తొలగించినట్లు ప్రశాంతి తెలిపారు. ఎక్కడా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న పేదలకు సీఎం హాయనిధి అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం సీఎం సహాయనిధి లబ్ధిదారులకు వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. 26 మంది లబ్ధిదారులకు రూ.10,64,500 పంపిణీ చేశామన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని బిల్లులు చెల్లించలేని పేదలకు సీఎం సహాయనిధి ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, ప్రసాద్, శివరాజుగౌడ్, పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సత్యనారాయణ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్‌ను కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్‌గౌడ్ కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీధర్ పటేల్, గణేష్‌గౌడ్, పట్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోగిన బడిగంట



మండల విద్యాధికారి కార్యాలయంలో పాఠ్యపుస్తకాలు



కొత్తగూడలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గచ్చిబౌలి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. మొదటి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని సంకల్పించిన ప్రభుత్వం ఇప్పటికే అన్ని పాఠశాలలకు వాటిని సరఫరా చేసింది. ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి పరిధిలోని అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం మండల విద్యాధికారి కార్యాలయానికి నాలుగు రోజుల క్రితమే చేరుకున్నాయి. అక్కడి నుంచి వాటిని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చేరవేసినట్లు మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు.

పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య..

శేరిలింగంపల్లి మండలం పరిధిలో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం మండలంలో 53 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 16 వేల మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ నెల 6 నుంచి మండలంలో బడి బాట కార్యక్రమం న్విహిస్తున్నారు.

2 వేల మందిని చేర్చడమే లక్ష్యంగా..

ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి బడి బయట పిల్లలు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని ఎంఈఓ వెంకటయ్య వివరించారు. ఇప్పటి వరకు దాదాపు 180 మంది విద్యార్థులను బడుల్లో చేర్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జరుగుతున్న బడి బాటలో సుమారు 2 వేల మంది కొత్త విద్యార్థులను చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకొని, అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో మండలం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సుమారు 18 వేల వరకు ఉంటుందన్నారు. వారికోసం ఇప్పటికే 70,287 పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్యయాదవ్, గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న బండి రమేష్

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 200 మంది ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం హైదర్‌నగర్ మసీద్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



కొత్తగూడ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, ఉపాధ్యాయులు



అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. పాఠశాలల ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం గతంలో ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటివి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే సాధ్యమవుతాయన్నారు. పాఠశాలలు ప్రారంభం నాటి నుంచే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. పాపిరెడ్డి కాలనీ, సురభి కాలనీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పుస్తకాలు, యూనిఫాం అందజేశారు.

గచ్చిబౌలిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

హైదర్‌నగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో గురువారం రూ.4.51కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వాటర్‌పైపులైను పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. గోపన్‌పల్లితండాలో రూ78.50లక్షలతో సీసీ రోడ్లు, నానక్‌రాంగూడ చైతన్య కాలనీలో రూ.80లక్షలతో తాగునీటి పైపులైను, ఖాజాగూడలో రూ.45లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు. రాబోయే రోజుల్లో గచ్చిబౌలి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి, డీఈ విశాలక్ష్మి, ఏఈ రషీద్, నాయకులు శివసింగ్, రాజు, సుమన్, వేణు, వెంకటేష్, భారతిబై, నిర్మల, గోపాల్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నార

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మంజీర డైమండ్ టవర్స్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జర్నలిస్టు కాలనీ, ఫైర్‌స్టేషన్, గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పద్మశ్రీ గార్డెన్, గౌలిదొడ్డి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

ఇన్సులిన్ లోపంతో మధుమేహం

- డాక్టర్ కృష్ణారెడ్డి



డాక్టర్ కృష్ణారెడ్డి

రాయదుర్గం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దేశంలో సుమారు ఐదు కోట్లమంది మధుమేహంతో ఉన్నారన్న విషయం తెలియకుండానే జీవిస్తున్నారని కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. జాతీయ మధుమేహ వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. రక్తంలో చక్కెర స్థాయిని పరీక్షించుకోవడం ఎంతో అవసరమని, మధుమేహం శరీరంలో ఇన్సులిన్ లోపం వల్ల వస్తుందన్నారు. రక్తంలో చక్కెరస్థాయిలు పెరిగి అనేక రకాల సమస్యలు వస్తాయని, మధుమేహం అనేక రకాలుగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రతిరోజూ 7-9 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని ఆయన సూచించారు.

బండి రమేశ్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు



బండి రమేష్‌ను సన్మానించిన తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు

అల్లాపూర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో ఇటీవల జరిగిన తులసి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన అంకిత్ సింగ్ పీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కొత్తగా ఎన్నికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దేవరింటి మస్తాన్ రెడ్డి, పాండు యాదవ్, నర్సింహ యాదవ్, వెంకటరమణాచారి, శ్రీకాంత్, ఎల్లయ్య, రామారావు, ఓంకార్, మోహిత్ సింగ్, శివ, సంజయ్, సురేష్ పాల్గొన్నారు.